ప్రాజెక్టుల కింద భూ సేకరణను పూర్తి చేయాలి

● కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ సిటీ, అక్టోబరు 17 : పాజెక్టుల కింద భూ సేకరణను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆయా పాజెక్టుల కింద భూసేకరణపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల కింద భూ సేకరణకు ముందుగా అత్యవసరమయ్యే వాటి జాబితా రూపొందించాలని సూచించారు. ఇందుకుగాను రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వ, పట్టా, ఫారెస్ట్ భూముల విషయంలో ఆర్డీఓ, తాసీల్దార్, డీఎస్‌లోలు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇకపై ప్రతి వారం క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. నెల్లికల్, నక్కలగండి వంటి ఎత్తిపోతల పథకాల కింద ఫారెస్ట్ భూములకు సంబంధించి ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ముందుకు వెళతామని డీఎఫ్ఓ రాజశేఖర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీఓలు శ్రీరాములు , సుబ్రమణ్యం, శ్రీదేవి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మానసిక ఒత్తిడిని అధిగమించాలి

● డీఎంహెచ్ఓ శ్రీనివాస్

డీఎంహెచ్ఓను సన్మానిస్తున్న సైకాలజిస్ట్ అసోసియేషన్ సభ్యులు

నీలగిరి, అక్టోబర్17 : వ్యైధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. డీఎంహెచ్ఓ కార్యాలయంలో మెడికల్ అధికారులు, వైద్యులు, బస్తీ దవాఖానల ఎంపీహెచ్ఓలు, వైద్య సిబ్బందికి సైకాలజిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి నిర్వహిస్తున్న మానసిక ఆరోగ్య వారోత్సవాలను డీఎంహెచ్ఓ ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో మనమే మొట్టమొదటి కౌన్సిలర్లమని, ప్రజల బాధలను, భయాలను సావధానంగా విని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మంచి మాటలు, సలహాలు చివరికి మందుల ద్వారా రోగుల సమస్యలను తొలగించే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమా నికి సైకాలజిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సమీక్ష న్యూరో సైక్రియాటిస్ట్ పన్నాల శిల్ప ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా డిప్యూటీ డీఎంహెచ్ఓలు, డాక్టర్లు వేణుగోపాల్‌రెడ్డి, కాస రవి, గీతావాణి, అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ వైశాలిరెడ్డి, నాగరాజు జడల, పెద్దసంఖ్యలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్

ఓటు నమోదు దరఖాస్తు ఫారాలు అందిస్తున్న ఫణికుమార్

చిట్యాల, అక్టోబర్ 17 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ టీఎస్ కృషి చేస్తున్నదని సంఘం జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణికుమార్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ల నమోదు కోసం ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చిట్యాల, వెలిమినేడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షం గౌడ్, మండలాధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు వెంకట్రావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో నకిలీ క్రిమిసంహారక మందుల పట్టివేత

● డీలర్ల లైసెన్స్‌లు రద్దు

మందులను పరిశీలిస్తున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్17 : మిర్యాలగూడ పట్టణంలో విక్రయిస్తున్న నకిలీ క్రిమిసంహారక మందులను గురువారం వ్యవసాయశాఖ అధికారులు పట్టుకున్నారు. నల్లగొండ డీఏఓ శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏచూరి శ్రీనివాస్‌రావు పెస్టిసైడ్స్ షాపును తనిఖీ చేశారు. దుకాణంలో సిజెంటా కంపనీకి చెందిన 'చెస్' నకిలీ మందు 11.5 కిలోలు ఉన్నట్లు గుర్తించారు. సదరు దుకాణా దారుడు ఆ మందును కొనుగోలు చేసిన డీలర్ రమేశ్ బాబును కూడా విచారించారు. అతను దామరచర్ల మండలం వీర్లపాలెంలో రాజిరెడ్డి నిర్వహించే ఆగ్రో రైతు సేవా కేంద్రం నుంచి తీసుకొచ్చినట్లు చెప్పగా సదరు డీలర్‌ను విచారించగా గుంటూరు పట్టణానికి చెందిన ధనావత్ రమేశ్ తమకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడు. ఈ సందర్భంగా ఏడీ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ నకిలీ పురుగుల మందులను రైతులకు విక్రయించడం వల్ల వారు నష్టపోతారని తెలిపారు. నకిలీ పురుగుల మందులు లభించిన శ్రీనివాస్‌తో పాటు వీర్లపాలెంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం లైసెన్స్‌లను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏడీ దేవీసింగ్, ఏఓ సైదానాయక్ ఉన్నారు.

రాజకీయ కక్ష సాధింపు కోసమే తప్పుడు కేసు

● ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియొద్దీన్

సమావేశంలో మాట్లాడుతున్న రజియొద్దీన్

నల్లగొండ సిటీ, అక్టోబర్ 17 : రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తనపై, పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టారని, అయినా చివరకు న్యాయమే గెలిచిందని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రజియొద్దీన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 మార్చిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ తనతో పాటు తమ పార్టీ నాయకులు ఆరుగురిపై తప్పుడు కేసులు నమోదు చేసి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో తమపై క్యాష్ పిటిషన్ ఫైల్ చేసినట్లు తెలిపారు. దీనిని విచారించిన జడ్జి ఇది తప్పుడు కేసుగా నిర్ధారించి కొట్టి వేసిందని పేర్కొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ క్రీడలు

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సీఎం కప్ టార్చ్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ రూరల్,అక్టోబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ కలిగిన క్రీడకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ -2024 పేరుతో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నదని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సీఎంకప్ పోటీలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా క్రీడల, యువజన శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీని హైదరాబాద్ రోడ్డులోని ఎల్వీ కుమార్ బంక్ వద్ద జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గడియారం సెంటర్‌లో మంత్రి వెంకట్ రెడ్డి ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ర్యాలీలో క్రీడకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి సీహెచ్. విష్ణుమూర్తి గౌడ్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు హఫీజ్‌ఖాన్, బొమ్మపాల గిరిబాబు, ఇమామ్ కరీం, శంభులింగం, సీహెచ్.పుల్లయ్య, కిరణ్‌కుమార్, పీఈటీలు, పీడీలు, క్రీడకారులు పాల్గొన్నారు.

అత్యాధునికంగా బొట్టుగూడ పాఠశాల భవనం

నల్లగొండ రూరల్ : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నల్లగొండలోని బొట్టుగూడ ఉన్నత పాఠశాల నిర్మాణం అత్యాధునికంగా నిర్మిస్తామని మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం బొట్టుగూడ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.3కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలను కార్పొరేట్ స్థాయికి మించి నిర్మించాలని, అన్ని తరగతి గదుల్లో డిజటల్ టీవీల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సత్యం బాధ్యతలు

బాధ్యతలు చేపట్టిన మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, అక్టోబర్ 17 : నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్‌గా అంకతి సత్యం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన సత్యంను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి తోట చందర్‌రావు, నాయకులు ఉన్నం చిన్నవీరయ్య, విశ్వనాథుల రమేశ్, మేరెడ్డి వెంకటరమణ, పగిళ్ల శివ, అనుముల నర్సింహాచారి, తుడిమిళ్ల వెంకటాచారి, ముకురోజు జ్ఞానేశ్వర్‌చారి, రాము, శాంతి కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

ఆరూరి కృష్ణను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల, అక్టోబర్ 17 : మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆరూరి కృష్ణ సతీమణి గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామానికి వెళ్లి ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రైలు కిందపడి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కాలేజీకి హైదరాబాద్ వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లిన యువకుడు

మిర్యాలగూడ, అక్టోబర్ 17: రైలుకింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం వెలుగులోకి వచ్చింది. రైల్వే ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ- కొండ్రపోల్ రైల్వేమార్గంలో 115/8 మైలు రాయి వద్ద పట్టాలపై గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి వెళ్లి మృతుడి ఆచూకీ కోసం ప్రయత్నించారు. పరిసరాల్లో గాలింపుచర్యలు చేపట్టగా రైల్వేస్టేషన్ హోం సిగ్నల్ వద్ద లభ్యమైన కాలేజీ బ్యాగులో లభించిన ఐడీ కార్డు ఆధారంగా సదరు యువకుడు త్రిపురారం మండలం అల్వాలపాడు గ్రామానికి చెందిన చిర్ర శ్రవణ్‌కుమార్ (18)గా నిర్ధారించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన చిర్ర మల్లయ్య రెండో కుమారుడైన శ్రవణ్‌కుమార్ హైదరాబాద్‌లోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వచ్చిన అతను కళాశాల హాస్టల్‌కు వెళ్తున్నట్లు తల్లిదండ్రులతో చెప్పి బుధవారం ఉదయం ఇంటి నుంచి బయల్దేరాడు. గురువారం రాత్రి గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. అతడి మృతదేహం పక్కన క్రిమి సంహారక మందు డబ్బా పడి ఉండడంతో రైలు కింద పడే ముందు క్రిమిసంహారక మందు కూడా తాగి ఉంటాడని పోలీసులు అభిప్రాయ పడుతున్నారు. యువకుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

4 క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

నందికొండ, అక్టోబర్ 17 : నాగార్జునసాగర్ డ్యాంకు శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో గురువారం డ్యాం 4 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం పూర్తి స్థాయిలో నీటిమట్టంతో ఉంది. 4 క్రస్ట్ గేట్ల ద్వారా 32,000 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 6173, కుడి కాల్వ ద్వారా 8067, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29557, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ రిజర్వాయర్‌కు 78997 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా అంతే మాత్రంలో అవుట్‌ఫ్లో కొనసాగుతుంది.

పవువులకు టీకాలు వేయించాలి

జిల్లా పశువైద్యాధికారి వెంకట్‌రెడ్డి

త్రిపురారం, అక్టోబర్ 17: రైతులు బాధ్యతగా తమ పశువులకు టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకట్‌రెడ్డి సూచించారు. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నందున పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రంలో 14 ఆవులు, 356 గేదెలకు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి సీహెచ్. నాగేంద్ర తెలిపారు. కార్యక్రమంలో నీలాయగూడెం పశు వైద్యాధికారి డాక్టర్ శశికళ, సిబ్బంది పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా కమిటీ ఎన్నిక

రామగిరి, అక్టోబర్ 17: నల్లగొండలోని యూటీఎఫ్ భవనంలో గురువారం జరిగిన ఐద్వా నల్లగొండ జిల్లా 13వ మహాసభలో సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలుగా పోలెబోయిన వరలక్ష్మి. ప్రధాన కార్యదర్శిగా పాలడుగు ప్రభావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఆఫీసు బేరర్స్‌గా జిట్టా సరోజ, కొండ అనూరాధ, చనబోయిన నాగమణి, తుమ్మల పద్మ, భూతం అరుణ, నిమ్మల పద్మ, కారంపూడి దనలక్ష్మి, పాదూరి గోవర్ధని, వేకల వర్ణ, దామోర లక్ష్మి, ఎం. సుల్తానా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా నాయకురాళ్లు అరుణ, కౌసల్య, శరత్, సంధ్యా పాల్గొన్నారు. మహాసభలో ప్రజానాట్యమండలి కళాకారుల ఆట పాట ఆలరించాయి.

ధాన్యం తూకాల్లో తేడాలు రానివ్వద్దు

● ఎమ్మెల్యే వేముల వీరేశం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నకిరేకల్/కట్టంగూర్/నార్కట్‌పల్లి, అక్టోబర్ 17 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకొచ్చిన ధాన్యాం తూకాల్లో తేడాలు రానివ్వద్దని, ఈ విషయమై రైతుల నుంచి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని నకిరేకల్ ఎమ్మెలే వేముల వీరేశం కేంద్రం నిర్వాహకులను హెచ్చరించారు. నకిరేకల్ మండలంలోని మంగళపల్లి, చందంపల్లి గ్రామాల్లో, కట్టంగూర్ మండలం అయిటిపాముల, చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం, గంగదేవిగూడెం గ్రామాల్లో, నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మాని, జువ్విగూడెం, షాపల్లి, నక్కలపల్లి, పల్లెపహాడ్, అమ్మనబోలు, తొండల్‌వాయి, తిరుమలగిరి, మాండ్ర, బ్రాహ్మణవెల్లెంల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఐకేపీ సిబ్బంది, తాసీల్దార్లు, వ్యవసాయ అధికారులు నిరంతరం కేంద్రాలను పర్యవేక్షిస్తూ కొనుగోళ్లు వేగంగా సాగేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల్లో లోడ్ చేసి మిల్లులకు పంపించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం మోహన్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఎం నరహరి, వ్యవసాయ అధికారి ఎండీ జానిమియా, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, సీసీలు పద్మ, స్వరూప, నాయకులు కట్టంగూర్‌లో తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పి.జ్ఞానప్రకాశ్‌రావు, ఎంఎస్ఓ కోటేశ్వర్‌రావు, డీపీఎం మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాదయాదగిరి, ఏపీఎం కె.సైదులు, ఏపీఓ కడెం రామ్మోహన్, నార్కట్‌పల్లిలో తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, డీపీఎం మోహన్‌రెడ్డి, ఏపీఎం శ్రీదేవి, సీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

క్రీడలకు పభుత్వం అధిక ప్రాధాన్యం

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

హాలియా, అక్టోబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డివిజన్‌స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమానరేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాల్సాని చంద్రశేఖర్, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, కౌన్సిలర్ గౌని సుధారాణి, పీడీ వెంకట్రాంరెడ్డి, పీఈటీలు, నాయకులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకోసం వినతి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ గురువారం హాలియాలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నల్లబెల్లి జగదీశ్, కోరె రమేశ్, వర్షిత్, నాగరాజు, సంతోశ్, గణేశ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రామలింగేశ్వరుడి కల్యాణం

స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 17 : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం నిర్వహించారు. గోపలాయపల్లి వారిజాల వేణుగోపాల స్వామి గుట్టపై స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈఓ నవీన్, ఆలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం

ఉద్యోగులను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

త్రిపురారం, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో పని చేస్తూ బదిలీపై వెళ్తున్న వారిని గురువారం 1104 యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ రవీందర్ రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ వాషింగ్టన్, లైన్‌మెన్లు నరసింహారావు, కోటేశ్వర్‌రావు, మురళి, పరంధాములు, మోతీలాల్‌నాయక్ పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ డీఏ విడుదల చేయాలి

స్పెషల్ టీచర్స్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి

రామగిరి, అక్టోబర్ 17: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను తక్షణమే విడుదల చేయాలని స్పెషల్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ డీఏలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీఇచ్చి నేటికీ వాటిని విడుదల చేయలేదన్నారు. సమావేశంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, ఎం.సైదులు, ఎం.మల్లయ్య, లింగారెడ్డి, అచ్చుత్‌రెడ్డి పాల్గొన్నారు.

ముదిమాణిక్యం మేజర్ కాల్వలో పడి వ్యక్తి మృతి

త్రిపురారం, అక్టోబర్ 17: మండలంలోని నీలాయగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గంటారావు క్యాంపు వద్ద ముదిమాణిక్యం మేజర్ కాల్వలో గురువారం మతిస్థిమితం లేని వ్యక్తి పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సాయిగణేశ్ నగర్‌కు చెందిన కన్నెగంటి గోపికిశోర్(57)కు నాలుగేండ్లుగా మతిస్థిమితం లేక పోవడంతో వైద్యం చేయిస్తున్నారు. ఈ నెల 12న ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన అతను తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. గురువారం ఉదయం గంటారావు క్యాంపు వద్ద ముదిమాణిక్యం మేజర్‌లో పడిపోయి మృతిచెందాడు. మృతుడి కుమారుడు హరిదీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

నిత్యావసరాల ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్17 : నిత్యావసరాల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. నిత్యావసరాల ధరల పెరుగుదలకు నిరసనగా సీపీఎం నాయకులు గురువారం మండలంలోని యాద్గర్‌పల్లిలో మెడలో కూరగాయల దండలు వేసుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వీరెల్లి వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యుడు కన్నెకంటి రామకృష్ణ, సీపీఎం గ్రామ కార్యదర్శి వస్కుల మట్టయ్య, సూర్యం, సీతారాములు , నీరజ, సైదులు, వెంకన్న, యశోద పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి : సీపీ